తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

హైదరాబాద్ - రంగారెడ్డి

మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్


బుధవారం

5 నవంబర్ 2025



Follow :




# రెవెన్యూ శాఖలో ఫోర్జరీ భాగోతం

ఫోర్జరీ సంతకం చేస్తున్న ప్రయివేటు వ్యక్తి

టెనెన్సీ ధ్రువపత్రాలు




- వరుస వార్తల్లో నిలుస్తున్న దకొందుర్గు తహసీల్దార్ కార్యాలయం
- కింది స్థాయి ఉద్యోగుల సంతకాలను ఫోర్జరీ చేయిస్తున్న రాకేష్
- ఒక్కో ఫైలుకు ఒక్కో రేటు
- గతంలో కూడా పలు ఆరోపణలు ఎదుర్కొన్న డిప్యూటీ తాసిల్దార్ రాకేష్
- విషయం వెలుగులోకి రావడంతో పైరవీలు మొదలుపెట్టిన డిప్యూటీ తాసిల్దారు రాకేష్ కుమార్
- అన్ని తెలిసి మౌనం వస్తున్న కొందుర్గు తహసీల్దార్

## ఫోర్జరీ సంతకాలతో పహానిలు పిటి సర్టిఫికెట్లు జారీ చేయిస్తున్న డిప్యూటీ తహశీల్దార్

### బయటపడ్డ డిటి రాకేష్ లీలలు ఆలస్యంగా వెలుగులోకి

**కొందుర్గు, నవంబర్ 04 (జనంసాక్షి) :** రెవెన్యూ శాఖలో అవినీతికి అంతే లేకుండా పోతోంది. రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండల తహశీల్దార్ కార్యాలయంలో వరుసగా ఒక్కో అక్రమం వెలుగులోకి వస్తోంది. గతంలో రికార్డు గదిలో ప్రయివేటు వ్యక్తులు చేతివాటం చూయిస్తున్నారు అనే ఆరోపణలు రావడంతో ఉన్నత అధికారులు విచారణ జరిపి బాధిత సిబ్బందిని సస్పెండ్ చేసిన విషయం తెలిసిందే.

అది మరువక ముందే మరోసారి కొందుర్గు తహసీల్దార్ కార్యాలయం వార్తల్లో నిలిచింది. కొందుర్గు సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయంలో ఫోర్జరీ ధ్రువపత్రాలతో విరసత్‌లు జరుగుతున్నట్టు ఆరోపణ లున్నాయి. రియల్ ఎస్టేట్ పుంజుకోవడంతో క్రయవిక్రయాలు నెమ్మది నెమ్మదిగా పెరుగుతున్న కొద్దీ రెవెన్యు శాఖ దిగజారిన పనులకు పురుడు పోసుకుంటుంది. ఇక విషయం ఏమిటంటే కొందుర్గు మండలంలోని వెంకీర్యాల గ్రామ శివారు సర్వే నంబర్ 82లో క్రయవిక్రయాలు జరుగుతున్న సందర్భంలో పి,టి సర్టిఫికెట్ కోసం దరకాస్తూ వచ్చింది. అక్రమాలకు అలవాటు పడ్డ డిప్యూటీ తహశీల్దార్ రాకేష్ కుమార్ కిందిస్థాయి సిబ్బంది సంతకాలు ప్రయివేటు వెక్తితో పెట్టించి రికార్డులను జారీ చేస్తున్నారు. సర్వే నెంబర్ 82 అమ్ముకోవచ్చని అందులో ఎంలాంటి టెనెన్సీ దారుల హక్కులు లేవని పత్రాలను జారీ చేశారు. భూముల లబ్ధిదారులతో ఉన్న రికార్డు లేనట్టుగా లేని రికార్డు ఉన్నట్టుగా చెయ్యడం సారుకు సాధ్యమైన పనే అంటున్నారు మండల ప్రజలు. ముందస్తు ఒప్పందాలు చేసుకుని తప్పుడు ధ్రువపత్రాలు జారీ చేశారు. అనే ఆరోపణలు రావడంతో పైరవీలు మొదలు పెట్టాడు. రికార్డ్ అసిస్టెంట్ సంతకం ఫోర్జరీ విషయం ఈ నెల 3న వెలుగులోకి రావడంతో పక్కా సమాచారం కోసం సమాచార హక్కు చట్టన్ని ఉపయోగించి పూర్తి పక్కా ఆధారాలు సేకరించి వివరణ కోరగా సమాధానం చెప్పడానికి నీళ్లు నమలడం గమనార్హం. ఓ ప్రయివేటు వ్యక్తి ఆ సర్టిఫికెట్ డిప్యూటీ తహశీల్దార్ చెప్పడంతోనే జారీ చేసినట్టు ఒప్పుకోవడంతో ఫోర్జరీగా తేలింది.




## బస్సు,లారీ యాక్సిడెంట్‌లో చనిపోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం 25 లక్షలు ఇవ్వాలి

### యాలాల మండల బీజేపీ అధ్యక్షులు ఆకుల శివ కుమార్



**తాండూరు నవంబర్ 4(జనంసాక్షి) :** బస్సు,లారీ యాక్సిడెంట్‌లో చనిపోయిన కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం నుండి 25 లక్షల రూపాయల, చొప్పున, గాయపడిన వారికి 10 లక్షల రూపాయల చొప్పున పరిహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని యాలాల మండల బీజేపీ అధ్యక్షులు ఆకుల శివ కుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా యాలాల మండల బీజేపీ అధ్యక్షులు ఆకుల శివ మాట్లాడుతూ సీఎం జిల్లాలో అధ్వనంగా రోడ్లు..రంగారెడ్డి జిల్లాలో మీర్జాపురం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇప్పటి వరకు 22 మంది మృతిచెందారు. మృతుల్లో ఆర్టీసీ బస్సు, లారీ డ్రైవర్లతో పాటు ఏడు గురు పురుషులు, 13 మంది మహిళలు, ఓ చిన్నారి మృతి చెందరు.వికారాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిలో 10మంది చికిత్సా పొందుతున్నారు. ప్రభుత్వం మెరుగైన అందించాలని,చనిపోయిన కుటుంబాలకు ప్రభుత్వం నుండి 20లక్షల చొప్పున ఇవ్వాలని, గాయాలు అయినవారికి 10 లక్షల చొప్పున ఆర్థిక సహాయం అందించాలని అలాగే అనాధలైన కుటుంబలకు విద్య ఉపాధి సౌకర్యాలు కల్పించాలని బీజేపీ పార్టీ యాలాల మండల అధ్యక్షులు ఆకుల శివ కుమార్ డిమాండ్ చేశారు. అప్ప జంక్షన్ నుండి రోడ్ విస్తరణ వెంటనే పనులు ప్రారంభించాలని రాష్ట్ర ప్రభుత్వ నీకి డిమాండ్ చేస్తున్నాము అన్నారు. సీఎం, స్పీకర్ జిల్లాలో సరైన రోడ్లు రహదారులు బాగుచెయ్యక పోవడం చిగ్గుచేటు, ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని కోరారు. ఇలాంటి ఘటనలు మళ్ళీ పునరావృతం కాకుండా చూడాలన్నారు.

### రోడ్డు బాగు చేయని పాలకులు...

# గుంతల రోడ్లతో ఇబ్బందులు

- నడుము కట్టి రోడ్డును బాగు చేసిన యువత, ఫామ్‌హౌస్ నిర్వాహకులు..
- రోడ్డుపై మొరం పోసి మారమ్మత్తులు చేశారు.

**మొయినాబాద్ నవంబర్ 04 (జనంసాక్షి) :** అదిగో రోడ్ మంజూరు అయింది...ఇదిగో వస్తుంది... రోడ్ పనులు తొందరగా మొదలు పెడుతారు. అనే మాటలు ఏడాది నుంచి వింటున్న మాటలు... రోడ్ అవుతాదని ఆశపడిన ఇరు గ్రామాల ప్రజలు.. రోడ్డు పనులు కావని నిరాశ చెందారు... సురంగల్ గ్రామానికి చెందిన కొంత మంది యువత రోడ్డు ద్వారా వెళ్లే కొన్ని ఫామ్ హౌస్ నిర్వాహకులతో కలిసి రోడ్ మరమ్మతులు చేస్తున్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని సురంగల్ గ్రామం నుంచి మొయినాబాద్ పరిధిలోని శ్రీరామ్ నగర్ గ్రామాల మధ్య ఉన్న రోడ్డు గుంతలు ఏర్పడి పూర్తిగా ధ్వంసం అయింది. బిటి రోడ్డు పూర్తిగా అద్వానంగా మారడంతో ఫీట్ లోతు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. పంచాయతీరాజ్ శాఖలో ఉన్న రోడ్డు ఆర్ అండ్ బి శాఖ పరిధిలోనికి ఇటీవలనే మార్చుతూ..ఉత్తర్వులు కూడా వెలబడ్డాయి.కానీ ఇప్పటి వరకు రోడ్డు పనులు జరగడం లేదు. గుంతల మాయంగా మారిన రోడ్డు వలన వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడితే బురదమయంగా మారుతుంది. వాహనదారులు ఇబ్బందులు పడుతుంటే సరంగల్ గ్రామానికి చెందిన కొంత మంది యువకులు స్వచందంగా ముందుకొచ్చారు. ఫామ్ హౌస్ నిర్వాహకుల సహకారం కూడా తీసుకొని 2 కిలో మీటర్ల దూరం వరకు మొరం పోసి గుంతలు పూడ్చి మారమ్మత్తులు చేశారు. రోడ్డును బాగు చేసిన యువకులను వాహనదారులు అభినందించారు



## హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి హిందువు కట్టుబడి ఉండాలి

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



**రాజేంద్రనగర్, నవంబర్ 4 (జనంసాక్షి):** హిందూ ధర్మ పరిరక్షణకు ప్రతి హిందువు కట్టుబడి ఉండాలని ఎమ్మెల్యే టి. ప్రకాష్ గౌడ్ అన్నారు. అత్తాపూర్‌లో 2017 నుండి అయ్యప్ప మాలధారణ భక్తులకు 30 రోజుల పాటు నిత్యాన్న దానం నిర్వహిస్తున్న పడి గురుస్వామి ముద్ద గౌని భాస్కర్ గౌడ్ నివాసంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వయంగా అయ్యప్ప స్వాములకు భిక్ష అందజేశారు. అయ్యప్ప భక్తుల సేవ దైవానుగ్రహంతో సాధ్యమని, భాస్కర్ గౌడ్ సేవాభావం అందరికీ ఆదర్శమని ఎమ్మెల్యే ప్రశంసించారు.

## కల్తీ ఆహారాన్ని పెడుతున్నారని ఓయూ విద్యార్థుల నిరసన



**ఓయూ నవంబర్ 04 (జనంసాక్షి):** కల్తీ ఆహారాన్ని పెడుతున్నారని ఓయూ విద్యార్థుల నిరసన. ఓయూ యూనివర్సిటీలోని గోదావరి హాస్టల్ వద్ద విద్యార్థుల నిరసన ఆహారం బాలేదంటే ఏం చేసుకుంటారో చేసుకోండని ఫుడ్ కాంట్రాక్టర్ నిర్లక్ష్యపు సమాధానం.నాణ్యత లేని కల్తీ ఆహారాన్ని పెడుతున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకొని, నాణ్యమైన ఆహారాన్ని అందించాలని విద్యార్థుల డిమాండ్.

## నార్సింగి పరిధిలో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**రాజేంద్రనగర్, నవంబర్ 4 (జనంసాక్షి):** గండిపేట్ మండలం ఖానాపూర్ గ్రామ ం సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి (30) మృతి చెందిన ఘటన జరిగింది. అక్టోబర్ 30 అర్ధరాత్రి సమయంలో పహారా విధుల్లో ఉన్న నార్సింగి పోలీసులు, ఒక వ్యక్తి మద్యం సేవించి అపస్మారక స్థితిలో ఉన్నాడని సమాచారం అందుకొని అక్కడకు చేరుకున్నారు. స్థానికుల ప్రకారం, ఆ వ్యక్తి ఉదయం నుంచే మద్యం సేవిస్తూ, అర్ధనగ్నంగా తిరుగుతూ రాళ్లపై పడి తలకు గాయాలు పొందినట్లు తెలిసింది. 108 అంబులెన్స్ ద్వారా ఉస్మానియా హాస్పిటల్‌కు తరలించగా, చికిత్స పొందుతూ మరణించాడు. ప్రాథమికంగా అనారోగ్యం లేదా ఇతర కారణాలతో మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై 174 సిఆర్ పి.సి ప్రకారం కేసు నమోదు చేశారు. మృతుడిని ఎవరైనా గుర్తిస్తే, నార్సింగి పోలీస్ స్టేషన్ 9491039034 లేదా దర్యాప్తు అధికారి 8712568341 కి సమాచారం అందించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

## ఉప్పల్ శ్మశానవాటికలను సుందరీకరించాలని వినతి

**ఉప్పల్ నవంబర్ 04 (జనంసాక్షి):** ఉప్పల్, చిలుకానగర్ శ్మశాన వాటికల సుందరీకరణ, మౌలిక వసతులపై ఉప్పల్, చిలుకానగర్ ఆర్యవైశ్య ల సంఘం సభ్యులు అధికారులకు వినతి పత్రం ఇచ్చారు. అధికారులు సానుకూలంగా స్పందించి త్వరలో మరమ్మతులు, అభివృద్ధి పనులు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జూలూరి శ్రీధర్ గుప్తా, బిక్కు మల్ల సుధాకర్ గుప్తా, శ్రీనివాస్ గుప్తా, నరేశ్, సంతోష్ పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించండి



**ఉప్పల్ నవంబర్ 04 (జనంసాక్షి):** 11 వ తారీఖున జరగబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ ని భారీ మెజారిటీతో గెలిపించాలి అని ఉప్పల్ కార్పొరేటర్ రజిత పరమేశ్వర్ రెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట. వేసింది అని రాష్ట్రంలో మహిళలందరికీ ఉచిత ప్రయాణం అలాగే ఎన్నో సంవత్సరాలలో నుంచి పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డులను జారీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని ఆమె అన్నారు. పదేండ్లలో బీఆర్ఎస్ ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు. అని దుయ్యబట్టారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎర్రగడ్డ డివిజన్ రాజీవ్ నగర్ లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ కి మద్దతుగా కంటోన్మెంట్ ఏమ్మెల్యే గణేష్ ,డిప్యూటీ మేయర్ శ్రీలత రెడ్డి ,చెర్లపల్లి కార్పొరేటర్ బొంతు శ్రీదేవి తో కలిసి పాల్గొన్న రజిత పరమేశ్వర్ రెడ్డి . ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన వెంటనే మహాలక్ష్మి పథకం ద్వారా రాష్ట్రంలోని మహిళలందరికి ఉచిత బస్సు ప్రయాణం కలిపించడంతో పాటు పదేండ్లలో బీఆర్ఎస్ ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదు కాంగ్రెస్ ప్రభుత్వం లో అర్హులైన ప్రజలందరికీ రేషన్ కార్డులు అందించడం జరుగు తుంది అలాగే కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలకు ఆత్మ గౌరవం పెంచే విధం గా సంక్షేమ పథకాలు ప్రవేశ పెడుతూ పెద్దపీట వేస్తున్నామని అలాగే రాష్ట్రం లో మహిళలందరినీ కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని, అందులో భాగంగానే వడ్డీ లేని రుణాలు అందిస్తు న్నామని ఆమె తెలిపారు. మహిళా సంఘాల ద్వారా వ్యాపార అవకాశాలు కల్పిస్తున్నామని అలాగే జూబ్లీహిల్స్ ఉపఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు జూబ్లీహిల్స్ నియోజకవర్గ అభివృద్ధికి అవసరం. ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి దిశగా ముందుకు సాగుతోంది. ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచే స్తోంది. ఈ అభివృద్ధి యాత్ర కొనసాగాలంటే నవీన్ యాదవ్ ని గెలిపిం చాల్సిన బాధ్యత ప్రతి ఓటరు పైన ఉంది, అని అన్నారు. జూబ్లీహిల్స్ ప్రజలు కాంగ్రెస్ పట్ల విశ్వాసంతో ఉన్నారు. రాబోయే ఉపఎన్నికలో ఈ విశ్వాసం ఓటు రూపంలో ప్రతిఫలించి, నవీన్ యాదవ్ ఘన విజయం సాధిస్తారని తెలిపారు.

### కొత్త రేషన్ కార్డుదారులకు

## ఈ నెల నుంచే బియ్యం పంపిణీ



**ఉప్పల్ నవంబర్ 04 (జనంసాక్షి):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని ఉప్పల్, రామంతపూర్ , హబ్సిగూడ వంటి ప్రాంతాల్లో కొత్తగా రేషన్ కార్డులు పొందిన వారికి ఈ నెల నుంచే రేషన్ దుకాణాల్లో బియ్యం, సరుకులు పంపిణీ చేయనున్నట్లు డీలర్లు తెలిపారు. మీసేవ అప్లికేషన్ నంబర్ ద్వారా నెట్ సెంటర్లలో దరఖాస్తు స్థితిని పరిశీలించుకోవాలని, కార్డు మంజూరైతే రేషన్ పొందవచ్చని సూచించారు.

## కోట్ పల్లి మండల కేంద్రంలో త్రాగునీటి కష్టాలు

- పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి



**కోట్ పల్లి నవంబర్ 04(జనంసాక్షి):** కోట్ పల్లి మండల కేంద్రలో త్రాగునీటి కష్టాలు తప్పడం లేదని కాలనీవాసులు మండిపడుతున్నారు రెండు వారాలు నుండి కోట్ పల్లి గ్రామంలో ఎస్సీ కాలనీలో పాడైపోయిన బోర్ ను రిపేర్ చేయించడం లేదని పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువెళ్తే ఆయన ఈరోజు రేపు అని చెబుతున్నాడే తప్ప ఈ నీటి సమస్యను మాత్రం తీర్చడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ కార్యదర్శి తీరు చూస్తుంటే మీ సావు మీరే చావండి అనే విధంగా ఉంది అని కాలనీవాసులు అంటున్నారు సమస్యలు మాత్రం తీరడం లేదని పట్టించుకునే నాథుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఈ మంచి నీటి సమస్యను వెంటనే తీర్చాలంటున్నారు .

## స్కైమాక్స్ పవర్ లిమిటెడ్‌తో ధరణ్ ఇన్‌ఫ్రా ఒప్పందం

**ఖైరతాబాద్, నవంబర్ 04 (జనంసాక్షి) :** ధరణ్ ఇన్‌ఫ్రా-ఇపిసి లిమిటెడ్(గతంలో కెబిసి గ్లోబల్ లి మిటెడ్) దాని పూర్తి యాజమాన్యంలోని అనుబం ధ సంస్థ ధరణ్ ఇన్‌ఫ్రా సోలార్ ప్రైవేట్ లిమిటెడ్ ఇటీవల ఉత్తరప్రదేశ్‌లోని స్కైమాక్స్ ఇన్‌ఫ్రాపవర్ లిమిటెడ్‌తో సరఫరా ఒప్పందాన్ని కుదుర్చుకుంద ని ఆయా సంస్థల ప్రతినిధులు మంగళ వారం నగ రంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు . వారు మాట్లాడుతూ ఈ కాంట్రాక్ట్ విలువ సుమా రు రూ. 215 కోట్లని పేర్కొన్నారు. ఈ ఒప్పందం ప్ర ధానంగా 75 మెగావాట్ల అల్లే సోలార్ ప్రాజెక్ట్ యొ క్క డిజైన్, ఇంజనీరింగ్, సేకరణ, సరఫరా, సంస్థా పన, పరీక్ష, కమీషనింగ్‌ను కవర్ చేస్తుందన్నారు.

## ఇండస్ వ్యాలీ పాఠశాలలో అనాథలు

- ప్రకృతి వైపరీత్యాలు కార్యక్రమం

**కొడంగల్ ,నవంబర్ 04 (జనంసాక్షి):** కొడంగల్ పట్టణ కేంద్రంలో ఇండస్ వ్యాలీ పాఠశాలలో ప్రకృతి వైపరీత్యాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ పాలమూరు రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ., అనాథలు అంటే తల్లిదండ్రులు లేని పిల్లలు లేదా ఎవరూ లేని నిరాశ్రయులు అని అన్నారు. ప్రకృతి వైపరీత్యాలు అంటే భూకంపాలు, తుఫానులు, వరదలు, సునామీలు, కొండ చరియలు విరిగిపడటం వంటి సహజ కారణాలవల్ల కలిగే తీవ్రమైన సంఘటనలు అని, ఇవి పర్యావరణానికి , మానవ జీవితానికి భారీ నష్టాన్ని కలిగిస్తాయన్నారు. ఇలాంటి అనేక కారణాల వల్ల కొందరు సమాజంలో అనాథలుగా మారుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమానికి అమ్మా నాన్న ఫౌండేషన్ ఫౌండర్ ప్రవీణ్ కుమార్ ను ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ పాఠశాలలో నిరుపేదలకు ఉచిత విద్యను అందించాలని కోరారు. పాఠశాల ప్రిన్సిపల్ పాలమూరు రాజేందర్ రెడ్డి స్పందిస్తూ గత సంవత్సరం కొడంగల్ నియోజకవర్గానికి చెందిన ఇద్దరు నిరుపేద కుటుంబ విద్యార్థులకు ఉచిత విద్యను అందించినట్లు తెలియజేశారు. అందులో ఒకరు గురుకులంలో సీటు పొందినట్లు తెలిపారు. అదేవిధంగా ఈ విద్యా సంవత్సరం ఉత్తరప్రదేశ్ కు చెందిన నిరుపేద కుటుంబ నేపథ్యం గల ఒక విద్యార్థికి ఉచిత విద్యను అందిస్తున్నట్లు సభాముఖంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొనడం జరిగింది.



# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

## చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య



**నవాబుపేట్ నవంబర్ 4 (జనంసాక్షి):** నవాబుపేట్ మండల పరిధిలోని పలు గ్రామాలలో అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని ఏ గ్రామంలోనైనా ఎలాంటి సమస్యలు తన దృష్టికి వచ్చినట్లయితే పరిష్కారమయ్యే విధంగా కృషి చేస్తానని ఆయన అన్నారు. పాఠశాల గదులను ప్రారంభించారు. నేను ప్రజలకు ఎల్లప్పుడు నియోజకవర్గ ప్రజల సమస్యల పరిష్కారం,నూతన ఆవిష్కరణలు,అభివృద్ధి కార్యక్రమాలపై ముందుకు వెళ్తామని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు.మంగళవారం నవాబుపేట్ మండలంలో పలు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. చించల్ పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు గదుల కొరకు 46లక్షలు, మూలమాడ గ్రామ పంచాయతీ భవనం కొరకు 20లక్షలు, కుమ్మరిగూడ గ్రామపంచాయతీ భవనానికి 20లక్షలు, మాదారం గ్రామపంచాయతీ భవనానికి 20 లక్షలు, తిమ్మారెడ్డిపల్లి ఎస్సీ కమ్యూనిటీ హాల్ 10 లక్షలు, నవాబుపేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అదనపు తరగతి గదుల కొరకు 54లక్షలు, మాదిరెడ్డి గ్రామపంచాయతీ లో ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్ర భవనం కొరకు 20లక్షలతో శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మాట్లాడుతూ.. ఈ భవన నిర్మాణ పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్మించి, త్వరితగతిన పూర్తిచేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో పిఏసీఎస్ చేర్మెన్ పోలీస్ రాంరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ రాథోడ్ గీతాసింగ్, జిల్లా పంచాయతీ రాజ్ డి ఇ ఇ మాధవరెడ్డి,ఎంపిడోఓ, డిప్యూటీ తాసిల్దార్ శ్రీలత, అనురాధ, మండల ఏఈ ప్రణీత్, మండల విద్యా అధికారి అబ్దుల్ రెహమాన్, ఎంపీ ఓ విజయ్ కుమార్, చింతల్ పేట్ హై స్కూల్ హెడ్మాస్టర్ పాండు నాయక్, నవాబుపేట్ హై స్కూల్ హెడ్మాస్టర్ మల్లేశం, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడుచిట్టెపు మల్లారెడ్డి, మాజీ సర్పంచ్లు, మమ్మద్ రఫీ, రావు గారి వెంకట్ రెడ్డి, బలవంత్ రెడ్డి,రాజశేఖర్ రెడ్డి, గోపాల కృష్ణ, కందద నాగిరెడ్డి, ఖదీర్, ప్రభాకర్, ఇక్బాల్, దేవయ్య, ఈశ్వర్,గ్రామల పంచాయతీ కార్యదర్శులు, చక్రిధర్, మనోహర్, విశ్వనాథం, శోభ, నవనీత, అశోక్,మాజీ ఎంపీటీసీలు ,ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శివక్షేత్రాల దర్శనానికి ఆర్టీసీ ప్రత్యేక టూర్ ప్యాకేజీలు

### ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కవిత

**బోడుప్పల్ నవంబర్ 4 (జనంసాక్షి):** కార్తీక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం తెలంగాణ ఆర్టీసీ ప్రత్యేక దర్శన ప్యాకేజీలను ప్రకటించినట్లు ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో ఆమే మాట్లాడుతూ భక్తుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రసిద్ధ శైవక్షేత్రాలు, పుణ్యక్షేత్రాలకు ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా ఆర్టీసీ సంస్థ వెల్లడించిన ప్యాకేజీల వివరాలను ఆమే వివరించారు. చెంగిచెర్ల, బీచుపల్లి, జోగులాంబ అలంపూర్, మంత్రాలయం: పెద్దలకు రూ.1300, పిల్లలకు రూ.700, పంచారామాలు (అమరారామం, ద్రాక్షారామం, క్షీరారామం, సామర్లకోట, భీమారామం): పెద్దలకు రూ. 2800, పిల్లలకు రూ.1500, కీసరగుట్ట, చీర్యాల, కొమురవెల్లి, వర్గల్, అలియాబాద్, బద్రీనాథ్, కొండపోచమ్మ: పెద్దలకు రూ,600, పిల్లలకు రూ. 400, ముంచింతల్, అమ్ముపల్లి, సిద్ధమహేశ్వర స్వామి, కొత్తూరు, రామేశ్వరం, షాద్నగర్: పెద్దలకు రూ. 700, పిల్లలకు రూ. 400, చిలుకూరి బాలాజీ, బుగ్గరామేశ్వర, అనంత పద్మనాభ, భూకైష్, అనంతగిరి కొండలు: పెద్దలకు రూ. 700, పిల్లలకు రూ. 400, కాళేశ్వరం, కొండగట్టు, ధర్మపురి: పెద్దలకు రూ. 1200, పిల్లలకు రూ. 700, శ్రీశైలం దర్శనం: పెద్దలకు రూ. 1300, పిల్లలకు రూ. 700, మేడారం, లక్నవరం, రామప్ప, భద్రకాళి, వెయ్యి స్తంభాల గుడి, ఐనవోలు మల్లన్న: పెద్దలకు రూ.1100, పిల్లలకు రూ.600 స్వర్ణగిరి, యాదాద్రి, వేములకొండ, నాగిరెడ్డిపల్లి: పెద్దలకు రూ.550, పిల్లలకు రూ.300 ఉంటుందన్నారు. భక్తుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన ఈ ప్యాకేజీలలో ప్రయాణం, తిరుగు ప్రయాణ సదుపాయాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. శివదర్శనం సులభం – ఆర్టీసీతో సురక్షితం అనే నినాదంతో ఈ ప్రత్యేక సేవలు అందుబాటులోకి వచ్చినట్లు పేర్కొన్నారు.

## అనాథలుగా మిగిలిపోయిన చిన్నారులకు అండగా ఉంటా

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్

**తాండూరు నవంబర్ 4(జనంసాక్షి):** అన్నాతలుగా మిగిలిపోయిన చిన్నారులకు అండగా ఉంటానని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు. రమేష్ కుమార్ పేర్కొన్నారు. సోమవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన యాలాల మండలం హాజీపూర్ గ్రామానికి చెందిన దంపతులు మరణించడంతో వారి ఇద్దరు చిన్నారులు అనాథలుగా మిగిలిపోయారు. ఈ హృదయవిదారక ఘటనతో తీవ్రంగా బాధపడ్డ బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు యు.రమేష్ కుమార్ ఆ ఇద్దరు పిల్లల భవిష్యత్తు మొత్తం బాధ్యత తనదేనని హామీ ఇచ్చారు.ఆ పిల్లల విద్యా, భవిష్యత్ కోసం నేను అండగా ఉంటాను. వారు ఒంటరిగా లేరు మనం అందరం వాళ్లకు కుటుంబం అని రమేష్ కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంలో ఆయన బాధిత కుటుంబానికి సానుభూతి తెలుపుతూ సమాజం మొత్తం ఇలాంటి పరిస్థితుల్లో ముందుకు వచ్చి మానవత్వాన్ని చూపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కృష్ణ ముదిరాజ్, బంటారం భద్రేశ్వర్,కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.




## ఆర్థిక వృద్ధి రేటు విడుదల చేసిన

### జీ.హెచ్.వి ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్

**ఖైరతాబాద్, నవంబర్ 04 (జనంసాక్షి) :** 2025-26 ఆర్థిక సంవత్సరానికి జీ.హెచ్.వి ఇన్ఫ్రా ప్రాజె క్ట్స్ లిమిటెడ్ తన ఆర్థిక వృద్ధి రేటును ప్రకటించింది. ఈ సెప్టెంబర్ 30తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ అసాధారణ వృద్ధిని సాధించిందని ఆ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ హన్స్ మంగళవారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వారు మాట్లాడుతూ కంపెనీ ఆర్డర్ బుక్ బలమైన వృద్ధిని ప్రదర్శించిందని తెలిపారు. ఈ జూన్ 30 నాటికి దాదాపు రూ.3,400 కోట్ల నుండి సెప్టెంబర్ 30 నాటికి దాదాపు రూ.8,500 కోట్లకు పెరిగిందన్నారు. ఈ గణనీయమైన పెరుగుదల త్రైమాసికంలో బలమైన ప్రాజెక్ట్ ఇన్ఫ్లోలను నొక్కి చెబుతుందని అన్నారు. ఇది సంస్థ స్థిరమైన అమలు సామర్థ్యాలను బలోపేతం చేస్తుందన్నారు.

## హరీష్రరావును పరామర్శించిన

### బీఆర్ఎస్ నాయకులు



**మొయినాబాద్ నవంబర్ 4(జనంసాక్షి):** మొయినాబాద్ మండలంలోని కేతిరెడ్డిపల్లి బీఆర్ఎస్ నాయకులు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దారెడ్డి వెంకట్రెడ్డితో కలిసి మాజీ మంత్రి హరీష్ రావును పరామర్శించారు. హైదరాబాద్లోని హరీష్రవు నివాసంలో దివంగత సత్యనారాయణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. హరీష్రరావు తండ్రి సత్యనారాయణ మృతి పట్ల ఆయనను పరామర్శించినట్లు మండల పార్టీ అధ్యక్షుడు దారెడ్డి వెంకట్రెడ్డి పేర్కొన్నారు.

## శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద

### అన్న ప్రసాద వితరణ

**శామీర్ పేట (జనంసాక్షి):** శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద ఘనంగా అన్న ప్రసాద వితరణ చేపట్టారు. మండల కేంద్రం శామీర్ పేట లోని శ్రీ రేణుక ఎల్లమ్మ ఆలయం వద్ద మంగళ వారం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం వద్ద శామీర్ పేట గౌడ సంఘం ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టగా శామీర్ పేటకు చెందిన వాసగాని గణేష్ గౌడ్- సువర్ణ దంపతులు కీ.శే. చెరుకు సౌమ్య జ్ఞాపకార్థం తల్లిదండ్రులు చెరుకు లక్ష్మీపతి – లలిత దంపతులు అన్నదానా నికి సహకరించారు. ఎల్లమ్మ తల్లి ఆలయానికి విచ్చేసే భక్తులు, మాజీ ప్రజా ప్రతినిధులు, రాజీవ్ రహదారి పై వెళ్లే భక్తులు అన్న ప్రసాదం స్వీకరించారు.

## పట్టు వదలని విక్రమార్కుడు

### – పరిగి శాసనసభ్యులు టీఆర్ఆర్
### – దోమ మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు



**దోమ నవంబర్ 04 (జనంసాక్షి):** బీజాపూర్ హైవే హైదరాబాద్ నుండి మన్నెగూడ వరకు ఫోర్వే లైన్ రోడ్డు పనులు జరగడానికి ముఖ్య మైన నాయకులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి మరియు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి తమన్నా రామ్మోహన్ రెడ్డి గత ప్రభుత్వం పదేళ్లు ఉన్నాగాని చేవెళ్ల కాంసెన్సీకి ఇంతకుముందు పనిచేసినటువంటి మాజీ మంత్రివర్యులు సబితా ఇంద్రారెడ్డి పట్టించు కోకుండా ఉండడం చాలా బాధాకరం ఇప్పటి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన అతి త్వరలో నే ఈ రోడ్డు పనులు ప్రారంభి ంచడం చాలా సంతోషకరం ఈ రోడ్డు గురించి చాలా అతిగా కష్టపడి న టువంటి వ్యక్తి ఏకైక వ్యక్తి పరిగి ఎమ్మెల్యే డాక్టర్ తమన్నా రామ్మో హన్ రెడ్డి కృషి వల్ల ఎంతో మందిని మాట్లాడే ఎన్నో కేసులు ఉన్న వాటిని కాంప్రమైజ్ చేసి ఈరోజు ఈ రోడ్డు పనులు ప్రారంభించడం చాలా అభినందనీయం ఇటువంటి వ్యక్తి ఎల్లప్పుడు ప్రజల గుండెల్లో ఉన్నటువంటి నాయకులు పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మో హన్ రెడ్డి వారికి ప్రత్యేకంగా యువజన కాంగ్రెస్ తరపున మరియు వికారాబాద్ జిల్లా ప్రజల తరపునకి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలుపు కుంటూ మోత్కూర్ కాంగ్రెస్‌యువ నాయకులు కొత్తపేట రాఘవేందర్.

## కొడంగల్ ప్రభుత్వ ఆసుపత్రిలో 175 మందికి కంటి పరీక్షలు


### 35 మందికి కంటి పరీక్షలు చేయాలనీ నిర్ధారించిన డాక్టర్లు



**కొడంగల్ నవంబర్ 4 (జనంసాక్షి):** కొడంగల్ ప్రభుత్వ సివిల్ ఆస్పత్రిలో 175 మందికి కంటి పరీక్షలు నిర్వహించినట్లు శంకర హాస్పిటల్ ఇన్చార్జి డాక్టర్ బాలరాజ్ తెలియజేశారు. డిఆర్డిఏ సర్ఫ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సహకారంతో కొడంగల్ సివిల్ ఆసుపత్రిలో కంటి పరీక్షల నిర్వహించినట్లు డాక్టర్ లు తెలియజేశారు. అందులో 35 మందికి కంటి ఆపరేషన్లు చేయవలసి ఉంటుందని వివరించారు. శంకర హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన కంటి పరీక్షల వైద్య శిబిరానికి ప్రజల నుంచి మంచి స్పందన లభించిందని ఏపీఎం గోపాల్ తెలియజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా సెర్ప్ ఏపీడిఓ నర్సింహులు, కొడంగల్ సూపర్డెంట్ చంద్ర ప్రియ .అంగడి రాయచూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇంచార్జి డాక్టర్ బుష్రా ,కొడంగల్ సివిల్ ఆస్పత్రి సిబ్బంది ఏపిఎం గోపాల్. ఐకెపి సిబ్బంది స్టాఫ్, సీసీలు అరవింద్.రాములు వాణిశ్రీ.రాములు , వివోఏ పెంటప్ప, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావుని పరామర్శించిన శంభీపూర్ క్రిష్ణ

**నిజాంపేట్ నవంబర్ 4 (జనంసాక్షి):** కోకాపేట్ లోని క్రీన్స్ విల్లాస్ లో మాజీ మంత్రి హరీష్ రావు ని కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ పరామర్శించారు. ఇటీవల తన్నీరు హరీష్ రావు తండ్రి తన్నీరు సత్యనారాయణ అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా తన్నీరు సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్లు మహేందర్ యాదవ్, కుంటి నాగరాజు, సుధాకర్ రెడ్డి, పాక్స్ డైరెక్టర్ జీతయ్య బీఆర్ఎస్ మునిసిపల్ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

### సిఐ నందీశ్వర్ రెడ్డి



**యాచారం,నవంబర్ 4,(జనంసాక్షి):** గ్రామీణ ప్రాంతాలలోని విద్యార్థులు మట్టిలో మాణిక్యాలు అని వారిలో ఉన్న నైపుణ్యాన్ని బయటకి తీసుకరావడం లో ఉపాధ్యాయులు పాత్ర కీలకమనీ యాచారం సీఐ నందీశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం యాచారం మండల పరిధిలోని నందివనపర్తి ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు నేరాలపై అవగాహన కల్పిస్తూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి సీఐ నందీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ.. గ్రామీణ ప్రాంతాలలో చదువుతున్న విద్యార్థులు మట్టిలో మాణిక్యాలని మీలో ఉన్న నైపుణ్యం స్వతగా క్రమ శిక్షణతో ఉపాధ్యాయుల సూచనల పాటించినప్పుడే ఉత్తమ ఫలితాలు సాధిస్తారన్నారు. నేటి యువత పాశ్చాత్తా సాంస్కృతికి అలవాటై విద్యకు దూరమవుతున్నారని వాటిని గమనించి సన్మార్గంలో నడుచుకోవాలని సూచన చేశారు. గంజాయి, ఆన్లైన్ గేమ్ లాంటి చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచన చేశారు. విద్యార్థులు కష్టపడి చదవి ఉత్తమ ఫలితాలు సాధించి తల్లిదండ్రులకు గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచన చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సత్యనారాయణ, ప్రియాంక, ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు డాక్టర్ సంపత్ కుమార్ ఆర్థిక చేయూత



**తాండూరు నవంబర్ 4 (జనంసాక్షి):** తాండూర్ మండలం చెంగోలు గ్రామానికి చెందిన బైండ్ల పెంటప్ప అకాల మరణం చెందడంతో ఆ విషయం గ్రామ పెద్దల ద్వారా తెలుసుకున్న డాక్టర్ సంపత్ కుమార్ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందజేశారు.అదేవిధంగా తాండూర్ మండలం చెన్ గెస్ పూర్ గ్రామానికి చెందిన కుర్వ బీరమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందింది. విషయం తెలుసు కొని బీవీజీ ఫౌండేషన్ చైర్మన్, బాలాజీ హాస్పిటల్ డాక్టర్ సంపత్ కుమార్ బీరమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ వారి అంత్యక్రియలకు ఆర్థిక సహాయం అందజేశారు. దీంతో ఆయా కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు కుర్వ రాజు, నర్సిములు ముదిరాజ్, బంటు శ్రీనివాస్, శివకుమార్ పాల్గొన్నారు.

## చనిపోయిన వారి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని

### పాత్లావత్ చందర్ నాయక్



**దోమ నవంబర్ 04 (జనంసాక్షి):** రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం మీర్జాగూడ దగ్గర ఆర్టీసీ బస్సు టిప్పర్ ఢీకొన్న ఘోర ప్రమాదంలో 20 మంది దుర్మరణం పాలైన ఘటనపై దోమ మండల పరిధిలో ని గోట్ల చెల్క తాండ( మోత్కుల కుంట తాండ ) ఇందిరమ్మ గ్రామ కమిటీ అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పాత్లావత్ చందర్ నాయక్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వారి కుటుంబాలకు సంతాపాన్నిప్రకటించారు.మరణించిన వారి కుటుంబాలను ఆర్థికంగా ఆదుకోవడం తో పాటు గాయపడిన ప్రయాణికులకు మెరుగైన వైద్య సదుపాయం అందిస్తుందని కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని పాత్లావత్ చందర్ నాయక్ తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

# మీర్జా గూడ ప్రమాద సంఘటన పరిశీలించిన డిజిపి శివధర్ రెడ్డి

### టిప్పర్ లారీ అతివేగం ప్రమాదానికి కారణం





**చేవెళ్ల, నవంబర్ 04 (జనంసాక్షి):** చేవెళ్ల మండలం మిర్జాగూడలో సోమవారం జరిగిన రోడ్డు ప్రమాద సంఘటన నేపథ్యంలో డిజిపి శివధర్ రెడ్డి, ఏడీజీపి మహేష్ భగవత్, సైబరాబాద్ సీపీ అవినాష్ మహంతి, డీసీపీ యోగేష్, స్థానిక ఏసిపి కిషన్ గౌడ్ లతో కలిసి స్వయంగా ప్రమాదం జరిగిన సంఘటన స్థలాన్ని సందర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ...టిప్పర్ అతివేగంగా వచ్చి ఆర్టీసీ బస్సు ను ఢీ కొట్టడంతో ప్రమాదం జరిగిందని, దాదాపు 40 మీటర్లు లక్కేళ్లడం తో ప్రమాద తీవ్రత పెరిగి ప్రమాదంలో ఆర్టీసీ బస్సు డ్రైవర్ వెనుకాల కూర్చున్న వారు చాలా మంది ప్రాణాలు కోల్పోయారు. రోడ్డు మలుపు ఉంది కానీ ఆక్సిడెంట్ అయ్యేంత తీవ్ర మలుపు ఏమి లేదు. ప్రమాదం జరిగిన తీరు చూస్తే టిప్పర్ డ్రైవర్ నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. పోలీసుల దర్యాప్తు లో అన్ని విషయాలు వెళ్ళడవుతాయన్నారు. రోడ్డు ప్రమాధానికి గురైన టిప్పర్ కండిషన్ మెకానిక్ ద్వారా పరిశీలిస్తున్నామని టిప్పర్ లారీ ఓనర్ లక్ష్మణ్ నాయక్ ప్రమాదం లో గాయపడి చికిత్స పొందుతున్నారు. రోడ్డు ప్రమాదాలను ప్రభుత్వ పరంగా చూడకుడదని అన్నారు. ఇది అందరి బాధ్యతగా చుడాలని, రోడ్డు ప్రమాదాలు పెద్ద సమస్యగా మారిందన్నారు. చాలా మంది ప్రయాణికులు రోడ్డు ప్రమాదాల వలన మరణిస్తున్నారు. రోడ్డు సేఫ్టీ సమస్యలు తగ్గించేందుకు ప్రత్యక్ష కార్యచరణ రూపొందిస్తున్నట్లు తెలిపారు. డ్రైవింగ్ సమయంలో డిఫెన్స్ డ్రైవింగ్ పద్ధతులు పాటించడం అత్యవసరమని సూచించారు. డ్రైవర్ ఎంత అనుభవం ఉన్నప్పటికీ రోడ్డుపై జాగ్రత్తలు పాటించడం అవసరమన్నారు. రోడ్డుపై ప్రతి మలుపు వద్ద జాగ్రత్తగా ఉండాలని ఆయన సూచించారు. అరైవెల్ పేరుతో కొత్త రోడ్ సేఫ్టీ అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు డిజిపి వెల్లడించారు. వచ్చే నెల నుండి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రమాదాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. స్కూలు కాలేజీలో కార్పొరేట్ సంస్థలతో సమన్వయం చేస్తూ డ్రైవర్లకు భద్రతా చైతన్యం పెంపొందించే దిశగా పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. సోమవారం జరిగిన ప్రమాదంపై స్థానిక ఏసీబీ ఆధ్వర్యంలో దర్యాప్తు జరుగుతుందని, ఈ ప్రమాద సంఘటనకు కారణాలు త్వరలో వెల్లడిస్తామని డిజిపి శివధర్ రెడ్డి తెలిపారు. అనంతరం పట్నం మహేందర్ రెడ్డి వైద్య కళాశాలలో మంది చికిత్స పొందుతున్న క్షతగాత్రులను పరామర్శించారు.

# మహిళల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

### పిఎసి చైర్మన్ అరికెపూడి



**శేరిలింగంపల్లి, నవంబర్ 04 (జనంసాక్షి) :** తెలంగాణ ప్రాంత మహిళల సంక్షేమంకోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తుందని, వాటిని సద్వినియోగం చేసుకోవడం ద్వారా ప్రతి మహిళా సాధికారతను సాధించాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర ప్రజాపద్ధుల కమిటీ చైర్మన్ అరికపూడి గాంధీ పేర్కొన్నారు.ఈ మేరకు 'ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం – రేవంతన్న భరోసా' అనే పదకంలో భాగంగా మంగళవారం మియాపూర్ పరిధి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ఆధ్వర్యంలో దాదాపు 200 మంది మైనార్టీ మహిళలకు కుట్లు, అల్లికలలో శిక్షణ ఇచ్చి కుట్టు మిషన్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, చందానగర్ డివిజన్ కార్పొరేటర్ మంజుల రఘునాథ్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ నవీన్ కుమార్ రెడ్డితో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. అనంతరం మాట్లాడుతూ 'ఇందిరమ్మ మైనారిటీస్ మహిళా శక్తి పథకం – రేవంతన్న భరోసా' పథకం కింద నేడు 200 మంది మైనార్టీ మహిళలకు కుట్లు, అల్లికలలో శిక్షణనిచ్చి వారికి కుట్టు మిషన్లను అందజేయడం గర్వంగా ఉందన్నారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అంది వచ్చిన అవకాశాలను పునికిపుచ్చుకొని అన్ని రంగాలలో ప్రావీణ్యం సాధించి ఎంచుకున్న రంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించి ఇతరులకు ఆదర్శంగా నిలవాలని, ఆర్థిక స్వాలంబన పొందాలని, పురుషులతో సమానంగా సమాజంలో రాణించాల్సిన ఆవశ్యకతను ఆయన ఎత్తి చూపారు. 'స్త్రీ' లేకపోతే జననం లేదు! 'స్త్రీ' లేకపోతే గమనం లేదు! 'స్త్రీ' లేకపోతే సృష్టిలో జీవం లేదు! 'స్త్రీ 'లేకపోతే అసలు సృష్టియే లేదు! సమాజాన్ని కంటిపాపలా కాపాడే 'స్త్రీ' ప్రతిచోట సగర్వంగా నిలబడాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఇది సమసమాజ స్థాపనకు నాందిగా నిలుస్తుందన్నారు. మహిళా సంక్షేమంకోసం అనేక పథకాలు ప్రవేశ పెట్టి వారికి అన్ని విధాలుగా అండగా నిలుస్తున్నామని, తెలంగాణ ప్రభుత్వం మహిళల కోసం చేపట్టిన అద్భుతమైన సంక్షేమ, సంరక్షణ, కార్యక్రమాల నేపథ్యంలో మహిళలు అన్ని రంగాలలో దూసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనార్టీ వెల్ఫేర్ రీజినల్ ఆఫీసర్ కులకర్ణి, ఏటీఎం పాసరి, షాజియా బేగం నాజియా బేగం మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

### తాండూరులో నిరసన .. మన్నెగూడ..

## హైదరాబాద్ రోడ్ విస్తరణకు డిమాండ్

### మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి



**తాండూరు నవంబర్ 4 (జనంసాక్షి):** మన్నెగూడ హైదరాబాద్ రోడ్ విస్త రణ పనులను వెంటనే ప్రారంభించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం తాండూరు పట్టణంలో సకలజనాలతో కలిసి నిరసనలో పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి మాట్లాడుతూ, 2023 ఎన్నికల ముందు బీఆర్ఎస్ ప్రభుత్వం రోడ్డు విస్తర ణకు అవసరమైన నిధులను మంజూరు చేసినప్పటికీ, ఎన్నికల అనంతరం కోర్టులో ఉన్న కేసులపై స్పందిం చకుండా రాష్ట్ర ప్రభుత్వం కాలయాపన చేసిందని ఆయన విమర్శించారు. ప్రజల ప్రాణ భద్రతను పరిగణనలోకి తీసుకొని, కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణం చర్యలు తీసుకొని మళ్లీ ఎలాంటి ప్రమాదాలు జరగకముందే రోడ్ విస్తరణ పనులను వెంటనే ప్రారంభించాలని పైలెట్ రోహిత్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు, పాల్గొన్నారు.

## నక్క గుట్ట తండాలో భక్తిశ్రద్ధలతో

### హనుమాన్ మహా వడిపూజ



**యాచారం, అక్టోబర్ 4 (జనంసాక్షి):** మండల పరిధిలోని నక్కగుట్ట తండా వద్ద ఆధ్యాత్మిక భక్తి పరవశం సంతరించుకోగా భక్తజన సందోహం నడుమ హనుమాన్ దీక్ష మద్దిమడుగు స్వాముల ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో హనుమా న్ మహా పూజ కార్యక్రమం నిర్వహించారు. కఠినమైన నియమ నిష్టలను ఆచరిస్తూ దీక్షలు నిర్వహిస్తున్న స్వాముల దీక్షలతో సమాజానికి మేలు జరగాలని స్వాములంతా కోరారు. భక్తి భావంతో శాంతియుత సమాజం నెలకొంటుందని అన్నారు. ఈ ప్రాంతంలోని ప్రజలంతా ఎల్లప్పుడూ శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి ఆశీస్సులు ఉండాలని వారంతా కోరారు. అనంత`రం పాల్గొన్న భక్తులకు ప్రజలకు తీర్థప్రసాదాలు అందజేశారు. నంది వనపర్తికి చెందిన స్వామి కొండూరి రామనాథం అన్నదానం చేశారు. కార్యక్రమంలో స్వాములు తిరుమలేష్, నవీన్, పాల్గొన్నారు.

# వాళ్లది వ్యాపారం.. వీళ్లది బతుకు పోరాటం

## నిరాశ్రయులు, సంచారజాతులు బిక్షగాళ్లు కాదు..!



సిగ్నల్స్ వద్ద, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లు, ట్రైన్లలో లేదా విధీ విధీ తిరుగుతూ ఆడుకుంటు ఉంటారు. ఇది పూర్తిగా వ్యాపార ధోరణితోనే సాగుతుంది. ఇందులో చిన్నారులను తీసుకొచ్చి వారి బాల్యం నుంచే ఆడుకోవడం నేర్పిస్తుం టారు. వారి బాల్యంతోపాటు ఇతర జీవితం అడుకోవడం లోనే గడిచిపోతుంది. గంజాయి, డ్రగ్స్, మద్యం బానిసలుగా మారినవాళ్లు, పని చేయడానికి బద్ధగించేవాళ్ళు మాత్రమే బిక్షాటన చేస్తారు. అన్ని రకాలుగా బాగున్నా కూడా బిక్షాటన చేసేవాళ్ళు ఉన్నారు. ఈ బిక్షాటన ఇతర రాష్ట్రాలనుంచి, ఇతర జిల్లాల నుంచి, ఇతర ప్రాంతాల నుంచి వచ్చి బిక్షాటన చేస్తారు. మరికొందరు ఇతర రాష్టాల నుంచి వృద్ధులను, వికలాంగులను తీసుకవచ్చి వాళ్ళతో బిక్షాటన చేయిస్తుంటారు.

**నిరాశ్రయులు :** ఆదరణ కరువైనవాళ్లు, కుటుంబ కలహాల వలన లేదా ఇతర కారణాల వలన ఇంట్లో నుంచి వచ్చేసినవాళ్లు నిరాశ్రయులుగా మిగిలిపోతున్నారు, వీరికి ఎక్కడ ఉండాలనో తెలియక రోడ్ల పక్కన ఫుట్ పాత్ల మీద చెట్ల కింద, అవకాశం ఉన్నచోట ఆశ్రయం పొందుతుంటారు,

**సంచారజాతులు :** వీరికి ఒక ప్రాంతం అంటూ ఉండదు, వలసలతోనే జీవితం గడిపేస్తారు, నెలకు, మూడు నెలలకు ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వలస వెళ్ళిపోతారు, వీళ్ళు సమూహాలుగా ఉంటా రు, చిన్న చిన్న చేతి వృత్తులు చేసుకుంటూ జీవనంసాగిస్తూ తిరుగుతుంటారు. ఆకలి తీర్చండి.. కానీ డబ్బులు ఇవ్వకండి... మీరు ఇచ్చే డబ్బులతో మద్యం తాగడం, గుట్కాలను, గంజాయి, ఇతర మత్తు పదార్థాలను సేవిస్తూ ఉంటారు, ఆ మత్తులో వాళ్ళు ఎం చేస్తున్నారో తెలియని పరిస్థితులలో అరాచకమైన పనులు కూడా చేస్తుంటారు. మీరు సహృదయంతో, దయతో సహాయం చేసే డబ్బులు మంచికి వినియోగం కాకుండా పోతున్నాయి. మీరు ఇవ్వాలి అనుకుంటే ఆహారాన్ని మాత్రమే అందించండి, ఆహారం ఒక్కటే చాలు అనేది, ఆహారం ఇవ్వడానికి కుదరకపోతే, బిస్కెట్స్, లేదా పండ్లు ఏది తోస్తే అది ఇవ్వండి, ఏది ఇచ్చినా వారి ఆకలి తీరుతుంది.. మీకు కావలసింది సహాయం చేయడం. ఒక్క క్షణం ఆలోచించండి.



డాక్టర్ వై.సంజీవకుమార్
ఫౌండర్, ప్రెసిడెంట్, స్కై ఫౌండేషన్
9393613555, 9493613555

# మౌలిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

### – ఎమ్మెల్యే కేపీ వివేకానంద



**కుత్బుల్లాపూర్ నవంబర్ 4 (జనంసాక్షి):** నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల్లో మౌలిక సమస్యలను వెంటనే పరిష్కరించడానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే కేపీ వివేకానంద గౌడ్ అన్నారు. మంగళవారం జీడిమెట్ల డివిజన్ సల్మాన్ ట్రినిటీ విల్లాస్ సంక్షేమ సంఘం నాయకులు ఎమ్మెల్యేలు మర్యాదపూర్వకంగా కలిసి కాలనీలోని భూగర్భ డ్రైనేజ్, సిసి రోడ్డు తదితర సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేగా వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తామన్నారు. తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యలను వెంటనే అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నవీన్ ఎనుముల, ప్రధాన కార్యదర్శి పట్నాయక్, కోశాధికారి నితిన్, ఉపాధ్యక్షులు వీరేంద్ర, సభ్యులు సంతోష్, అరుణ్ రెడ్డి, డాక్టర్ ప్రసాద్, రామ్ రెడ్డి కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరంలో భారీ వర్షం



**మహేశ్వరం,నవంబర్4(జనంసాక్షి):** మహేశ్వరం మండలంలోని మహే శ్వరం,తుమ్మలూరు, మొహబ్బత్ నగర్, కేసి తండా, మన్సాన్ పల్లి,పలు గ్రామాలలో మంగళవారం భారీ వర్షం కురిసింది. భారీ వర్షానికి కేసీతండాలో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల,పాలిటెక్నిక్ కాలేజీలో భారీ వర్షపు నీరు చేరడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.మండల కేంద్రంలోని శివగంగ రాజరాజేశ్వరి దేవి గర్భగుడిలో భారీ వర్షపు నీరు చేరింది.పలు గ్రామాలలో పంట పొలాలు నీట మునిగిపోయాయి.

# చినుకు పడితే చిత్తడే

### పాదాచారులు నడవలేని పరిస్థితి



**యాచారం,నవంబర్ 4,(జనంసాక్షి):** యాచారం మండలంలో యాచారం గ్రామపంచాయతీ మండలంలోనే అధిక నిధులు గల గ్రామపంచాయతీగా పేరు పొందింది. యాచారం దిన దినాన అభివృద్ధి చెందుతూ ఉంటే రోడ్లకు మాత్రం మర్మత్తులకు నోచుకోలేక పోతుంది. యాచారం నుండి కందుకూరు వైపు వెళ్లే రోడ్డు పరిస్థితి అధ్వానంగా ఉంది. 2018 నుండి ఇప్పటివరకు 100 ఫీట్ల రోడ్ వస్తుందని ఆశతో ఎంతోమంది ఎదురుచూస్తున్నారు. రోడ్డు వస్తే ఈ ప్రాంతంలో అభివృద్ధి జరిగి రియల్ వ్యాపారం పై మరింత ప్రభావం పడుతుందని భావిస్తున్న ఇప్పటికి నోచుకోలేక పోతుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో ఖజానా ఖాళీగా ఉందని డబ్బులు లేవని సంబంధిత శాఖల అధికారులు చెప్పడం బాధాకరంగా ఉందని అంటున్నారు. కనీసం ఈ రోడ్డును మరమ్మత్తులు కూడా చేయలేని పరిస్థితి నెలకొంది. యాచారం అంబేద్కర్ చౌరస్తాలో నందివనపర్తి వెళ్లే దారిలో 100 మీటర్ల దూరంలో రోడంత గుంతల మయమై పాదాచారులు సైతం నడవలేని పరిస్థితుల్లో ఉంది. రోడ్ అంతా గుంతల మాయమై ఉండడంతో రోజుకో ప్రమాదం జరుగుతుంది ఎంతోమంది ఆక్కడ బురదలో పడి ఇబ్బందులకు గురైన వారెందరో ఉన్నారు. గ్రామపంచాయతీ, ఆర్ అండ్ బి ,పంచాయతీ శాఖ అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడం దురదృష్టకరమంటున్నారు. స్థానిక మండల ప్రత్యేక అధికారి, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి అసలు పట్టించుకోకపోవడం జరుగుతుంది. కార్యదర్శి చొరవ తీసుకొని తాత్కాలికంగా రోడ్డుమర్మత్తులు చేయాలని విన్నపిస్తున్నారు. పంచాయతీ రోడ, ఆర్ అండ్ బి రోడ్డు అని కాకుండా ప్రజా సమస్యగా భావించి తక్షణమే చర్యలు తీసుకోవాలని ఉన్నత అధికారులను కోరుతున్నారు.

### మీర్జాగూడ రోడ్డు ప్రమాదంలో

# మరణించిన మృతులకు కొవ్వొత్తులతో నివాళులు

- కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన
- కెడిపి జెఏసి నాయకులు



**కొడంగల్ నవంబర్ 04 (జనంసాక్షి):** నిన్న ఉదయం బీజాపూర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై మీర్జాగూడ దగ్గర జరిగిన బస్సు-టిప్పర్ ఘటనలో మృతిచెందిన వారికి కెడిపి జేఏసీ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల తో నివాళులర్పించారు.చనిపోయిన వారి పవిత్ర ఆత్మలకు శాంతిచేకూరాలని, వారి కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ఇవ్వాలని కోరారు. చనిపోయిన మృతుల కుటుంబ సభ్యులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు 50 లక్షల రూపాయల ఎక్స్ గ్రేషియా ప్రకటించి, కుటుంబం ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.బీజాపూర్-హైదరాబాద్ జాతీయ రహదారిపై అనునిత్యం ప్రయాణం కొనసాగించే వికారాబాద్, తాండూరు, పరిగి, కొడంగల్, చేవెళ్ల తాజా మరియు మాజీ రాజకీయ నేతల వైఫల్యమే దీనికి కారణమన్నారు.ఈ దారి గుండా అనునిత్యం ప్రయాణం కొనసాగించే రాజకీయ నేతలకు రోడ్డు పరిస్థితి కంటికి కనిపించడం లేదా?వీరికి ప్రజాసమస్యలపై పట్టింపు లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా రాజకీయ నేతలు కళ్ళు తెరవాలని అన్నారు. ఈకార్యక్రమంలో కెడిపి జెఏసి నాయకులు గంటి సురేష్ ఎర్రన్ పల్లి శ్రీనివాస్,పవన్ కుమార్ లాహెూటి, షాకిర్, యు.రమేష్ బాబు, భీమరాజు ,సూర్య నాయక్, మాసాని వెంకటయ్య, ప్రవీణ్ కుమార్, రైస్ మిల్లు రమేష్,అన్నారం సాయిలు, వెంకటయ్య, చిన్నయ్య,మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ ఉల్లంఘనలపై ఆర్జీఐ పోలీసుల కఠిన చర్యలు

### 33500 జరిమానా



**రాజేంద్రనగర్, నవంబర్ 4 (జనంసాక్షి):** ఆర్జీఐ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్.జి.ఐ శంషాబాద్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ బి. ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ స్పెషల్ కోర్టు మెజిస్ట్రేట్ ఎం శోభ తీర్పుతో నవంబర్ 4న మొత్తం 14 కేసులను పరిష్కరించి, రూ.33,500 జరిమానా వసూలు చేశామని తెలిపారు. మద్యం సేవించి వాహనం నడిపిన 7గురు వ్యక్తులను రాజేంద్రనగర్ స్పెషల్ కోర్టుకు హాజ రుపరచగా, వారిలో నలుగురికి 2 రోజుల సాధారణ కారాగార శిక్షతో పాటు రూ.2,500 జరిమానా, ఇద్దరికి ఒక రోజు సామాజిక సేవతో రూ.2,500 జరిమానా విధించారు. ఈ ఏడుగురి నుంచి మొత్తం రూ.18,500 జరిమానా వసూలైంది. అదేవిధంగా, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా వాహనం నడిపిన ఏడుగురిపై రూ.10,500 జరిమానా, ఒక మైనర్ పై రూ.1,000 జరిమానా విధించారు. రహదారి భద్రత కోసం ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని పౌరులకు సూచిస్తూ, ఉల్లంఘనలకు పాల్పడిన వారిపై ఇలాంటి కఠిన చర్యలు కొనసాగుతాయని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ తెలిపారు.

# హైదరాబాద్-బీజాపూర్ రహదారిపై ప్రమాదకరంగా కంకర



**మొయినాబాద్ నవంబర్ 04 (జనంసాక్షి):** హైదరాబాద్-బీజాపూర్ రహ దారి ప్రమా దాలతో హడలెత్తిస్తుంది. ప్ర యాణికులు రహదారిపై బిక్కుబి క్కుమంటూ వెళ్తున్నారు. సోమవారం చేవెళ్లలో జరిగిన బస్ ప్రమాదం మరవకముందే హైదరాబాద్-బీజాపూర్ రహదారిపై కంకర ఇలా ప్రమాదకరంగా దర్శనమిస్తున్నాయి. నిత్యం ప్రమాదాలు జరుగుతున్న పట్టింపు లేకుండా ఇష్టానుసారంగా వ్యాపారాలు నిర్వహిస్తున్నారని ప్ర యాణికులు ఆరోపిస్తున్నారు. మొయినాబాద్ కేంద్రంలోని హైదరాబాద్-బీజాపూర్ రహదారిపై రోడ్డు పక్కన కంకర ప్రమాదకరంగా ఉండడంతో రహదారిపై ప్రయాణికులు ప్రయాణించడానికి ఎప్పుడు ఏ ప్రమాదం ఎటు నుండి సంభవిస్తుందో అని భయపడుతున్నామని ప్రయాణికులు అన్నారు. అధికారులు స్పందించి వెంటనే రహదారిపై ప్రమాదకరంగా ఉన్న కంకరను తీసివేయాలని ప్రయాణికులు, స్థానిక ప్రజలు అధికారులను కోరారు.

# కొడంగల్ మండల వ్యవసాయ అధికారిణిగా శ్రీలత



**కొడంగల్,నవంబర్ 04 (జనంసాక్షి) :** కొడ ంగల్ మండల వ్యవసాయ అధికారిణిగా శ్రీమతి శ్రీలత మంగళ వారం బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతుల సంక్షేమం,పంట ఉత్పా దకత పెంపు, మరియు వ్యవసాయ రంగం లో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రోత్స హించేందుకు కృషి చేస్తానని తెలిపారు. అలాగే రైతు మిత్రులు, వ్యవసాయ సహా యక సిబ్బంది, మరియు ఇతర విభాగాల సమన్వయంతో మండలంలోని వ్యవసా యాభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.